
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సంగారెడ్డి 5 మెదక్
జిల్లాల వార్తలు
బుధవారం 30 అక్టోబరు 2024



సర్కారు బడుల్లో కొత్త వంట పాత్రలు

సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : సర్కారు బడుల్లో మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు కొత్త వంటపాత్రలు, సామగ్రి అందజేయడానికి జిల్లాకు రూ.67.05 లక్షలు మంజూరయ్యాయి. జిల్లాలో 636 పాఠశాలల్లో ఏజెన్సీల ద్వారా మధ్యాహ్న భోజన పథకం అమలవుతున్నది. చాలాచోట్ల వంట సామగ్రి పాతబడిపోవడంతో వండిన అన్నం, పప్పు, కూరలు అడుగంటి రుచిగా ఉండడం లేదు. దీంతో ప్రభుత్వం కొత్త సామగ్రి కొనుగోలుకు అవసరమైన నిధులను మంజూరు చేసింది.



కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు మొక్క అందజేస్తున్న అదనపు కలెక్టర్ మెంచు నగేష్

బాధ్యతలు స్వీకరించిన
మెదక్ అదనపు కలెక్టర్

మెదక్ అర్బన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా నియమితులైన మెంచు నగేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతనంగా బాధ్యతుల చేపట్టిన అదనపు అదనపు కలెక్టర్‌ను వివిధ శాఖల అధికారులు కలిసి పరిచయం చేసుకున్నారు. జిల్లాలో పదిహేను నెలలుగా పనిచేసిన వెంకటేశ్వర్లు వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్‌గా బదిలీ అయ్యారు.

డ్రగ్స్ రహిత జిల్లాగా మారుద్దాం

మెదక్‌ను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు కృషిచేయాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ యాంటీ డ్రగ్ సోల్జర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. డ్రగ్‌ను అరికట్టడానికి పోలీసులు మాత్రమే కాకుండా ఉద్యోగులు, పౌరులు కూడా బాధ్యత తీసుకోవాలన్నారు. డ్రగ్ సరఫరా చేసేవారు, తీసుకున్న వ్యక్తులు మీ ఏరియాల్లో కనిపిస్తే వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1908కి కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవో రాధాకిషన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కరోనా సంక్షోభం నాటి నుంచి నేటి దాకా..

- జగ్గారెడ్డి సహకారంతో కౌన్సిలర్ షఫీ ఆధ్వర్యంలో ఉచిత ఆక్సిజన్ సిలిండర్లు
- ఏ సమయంలోనైనా శరవేగంగా స్పందిస్తూ పలువురితో మన్ననలు

సంగారెడ్డి టౌన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): కరోనా కష్ట కాలంలో ఆక్సిజన్ అందక ఎంతో అభాగ్యులు తమ ప్రాణాలను కోల్పోయారని.. మళ్లీ ఆ పరిస్థితులు రాకుండా ఉండాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఓ ఆలోచనకు శ్రీకారం చుట్టారు. ఆ ఆలోచన కరోనా నుంచి ఇప్పటి వరకు ఆచరణలోనే ఉన్నది. జగ్గారెడ్డి సహకారంతో ఆయన అనుచరుడు కౌన్సిలర్ షఫీ అధ్వర్యంలో ఉచితంగా ఆక్సిజన్ సిలిండర్లు అందజేసే కార్యక్రమాన్ని నాలుగు సంవత్సరాలుగా నిరాటంకంగాకొనసాగిస్తున్నారు. సిలిండర్లను తరలించడానికి ప్రత్యేక వాహనాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నారు. తమకు ఆక్సిజన్ కావాలని సమాచారం వచ్చిన వెంటనే షఫీతో పాటు షేరా, టిల్లు మామ, ఫయాజ్ టక్కర్ వెంటనే స్పందిస్తున్నారు. ఎక్కడైతే ఆక్సిజన్ అవసరం ఉన్నదో అక్కడ నిమిషాల్లోనే వాలిపోతున్నారు. ఈ సౌకర్యాన్ని సంగారెడ్డి నియోజకవర్గంలోని ప్రజలు వినియోగించుకోవాలని జగ్గారెడ్డి కోరుతున్నారు. కరోనా సమయంలో ఆక్సిజన్ ఉత్పత్తి చేసే కంపెనీల ముందు తాను కూర్చుని ఆక్సిజన్ సిలిండర్లను సంగారెడ్డికి తరలించానని గుర్తు చేసుకున్నారు.



జగ్గారెడ్డి సహకారంతో సంగారెడ్డి నియోజకవర్గంలో ఉచితంగా అందజేస్తున్న ఆక్సిజన్ సిలిండర్లు



సంగారెడ్డిలోని నాల్సాబ్‌గడ్డలో ఉచిత ఆక్సిజన్ సిలిండర్ల పంపిణీ కేంద్రం

విలీనం.. కలవరం..

గడ్డపోతారం కేంద్రంగా నూతన మున్సిపాలిటీ

ఆరు గ్రామాలను కలుపుతూ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు

విలీనంపై గ్రామస్థులు, నాయకుల నుంచి వ్యతిరేకత

మంత్రి దామోదర్, కలెక్టర్‌కు మాదారం, కాజిపల్లివాసుల ఫిర్యాదు



మున్సిపాలిటీగా ఏర్పాటు చేసిన గడ్డపోతారం గ్రామ పంచాయతీ కార్యాలయం

జిన్నారం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పారిశ్రామిక వాడలో నూతన మున్సిపాలిటీపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాల విలీనం ప్రతిపాదనలపై నాయకులు, ప్రజల్లో కలవరం మొదలైంది. తమ రాజకీయ భవిష్యత్‌పై నాయకులకు కలవరం మొదలవగా.. పన్నుల భారం సామాన్యుల్లో గుబులు రేపుతోంది. జిన్నారం మండలంలోని పారిశ్రామిక ప్రాంతమయిన గడ్డపోతారం పంచాయతీని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసుందుకు జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో వావిలాల, నల్తూరు, లక్ష్మీపతిగూడెం, మాదారం, కాజీపల్లి పంచాయతీలను విలీనం చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. పారిశ్రామీకరణ, పట్టణ వాతావరణం ఉన్న ఈ ప్రాంతాన్ని పురపాలికగా చేయాలనే ప్రభుత్వ ఆదేశించినట్లు ప్రచారం జరుగుతోంది. కాగా, మున్సిపాలిటీలో చేరికను కాజీపల్లి, మాదారం గ్రామస్థులు, నాయకులు వ్యతిరేకిస్తున్నారు. మరోవైపు గడ్డపోతారంకు చెందిన పలువురు కూడా ఈ ప్రతిపాదన సరికాదంటున్నారు. గడ్డపోతారంను కిష్టయ్యపల్లి, అల్లీనగర్‌తో కలిపి మూడు పంచాయతీలుగా విభజించాలనే డిమాండ్‌పై ఇటీవల గ్రామసభ నిర్వహించి అభిప్రాయ సేకరణ కూడా జరిపారు. కానీ, అనూహ్యంగా మున్సిపాలిటీ ప్రతిపాదన రావటంతో కిష్టయ్యపల్లి వాసులు సమర్థిస్తున్నారు.

మా గ్రామాన్ని విలీనం చేయొద్దు..

గడ్డపోతారం మున్సిపాలిటీలో తమ గ్రామాన్ని విలీనం చేయవద్దని మాదారం గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు ఇటీవల మంత్రి దామోదర్ రాజనర్సింహ, సంగారెడ్డి కలెక్టర్లను కలిసి వినతిపత్రాలు అందజేశారు. పూర్తి గ్రామీణ వాతావరణం ఉన్న మాదారంను ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న గడ్డపోతారం మున్సిపాలిటీలో విలీనం చేయడం సరికాదని వారు ఫిర్యాదు చేశారు. సామాన్యులు పన్నుల భారం మోయలేరని, నిర్మాణాల అనుమతులు, దూరభారంతో నిత్యం ఇక్కట్లు తప్పవని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కాగా, కాజీపల్లివాసులూ మున్సిపాలిటీలో విలీనం ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నారు

ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు

సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్

సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి) : ర్యాగింగ్ చట్టరీత్యా నేరమని సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్ పేర్కొన్నారు. సంగారెడ్డిలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్, యాంటీ నార్కోటిక్స్‌పై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడినా, జూనియర్లు, తోటి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసినా షీటీమ్స్ 8712656772, ఎస్న్యాబ్ 8712656777 లేదా 100 నంబర్లకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. సుధామాధురి, జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రొ.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డిలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో మాట్లాడుతున్న ఎస్పీ రూపేష్

గంజాయి రవాణాపై ఉక్కుపాదం

సంగారెడ్డి క్రైం, (ఆంధ్రజ్యోతి): గంజాయి సాగు, అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని జిల్లా ఎస్పీ రూపేష్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఆయన నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. గంజాయి సాగు, రవాణా చేసే వ్యక్తుల ఆస్తులను కోర్టుకు అటాచ్ చేస్తామని హెచ్చరించారు. తరచూ వాహనాల తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. సైబర్ క్రైమ్ రీఫండ్ ప్రాసెస్‌లో సంగారెడ్డి జిల్లా 3వ స్థానంలో నిలిపిన అధికారులను అభినందించారు.



కౌడిపల్లి మండలం ధర్మసాగర్ గేట్ సమీపంలో ధాన్యం కొనుగోలు చేస్తున్న దళారులు

ధాన్యం దళారులపాలు

పొలాలు కోతకు రావడంతో రైతులకు ఒకవైపు సంతోషం.. మరోవైపు సందిగ్ధం నెలకొంది. చేతికొచ్చిన పంటను విక్రయిస్తే డబ్బులు వస్తాయని సంతోషించాలా.. ప్రభుత్వ కేంద్రాల్లో కొనుగోళ్లు ప్రారంభించక దళారులకు అమ్ముకోవాల్సిన దుస్థితిపై బాధపడాలా అని వాపోతున్నారు. సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో పలు మండలాల్లో రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయిస్తూ నష్టపోతున్నారు..

మద్దతు ధర క్వింటాలుకు రూ.2,320.. వ్యాపారులు చెల్లిస్తున్నది రూ.1,900

కేంద్రాలను ప్రారంభించినా కొనుగోళ్లలో జాప్యం

ఎదురుచూస్తున్న అన్నదాతలు

సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో జోరుగా వరి కోతలు



మాసాయిపేట కొనుగోలు కేంద్రంలో నిరుపయోగంగా తూకం యంత్రాల

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి, అక్టోబరు 29: మెదక్ జిల్లాలో 2.99 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ఇందులో 4 లక్షల టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. సంగారెడ్డి జిల్లాలో 1.09 లక్షల ఎకరాల్లో నాట్లు వేయగా.. 3.18 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేపట్టాలని టార్గెట్ పెట్టుకున్నారు. పది రోజుల క్రితమే రెండు జిల్లాల్లో వరి కోతలు మొదలయ్యాయి. వడ్ల కొనుగోలుకు అధికారులు కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేశారు.

'కౌడిపల్లి మండలంలోని కేంద్రాల్లో కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో రైతులు ప్రత్యామ్నాయాలు వెతుకుతున్నారు. ప్రభుత్వం క్వింటాలుకు రూ.2,320 మద్దతు ధర ప్రకటించినా.. కొనుగోలు చేయకపోవడంతో దళారులకు రూ.1,900కే విక్రయిస్తున్నారు. ఆరబెట్టిన చోటు నుంచే తూకంవేసి వాహనాల్లో తరలిస్తున్నారు'

'అందోలు మండలంలో వరి కోతలు ప్రారంభమై వారం గడుస్తున్నా నేటికీ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించలేదు. కేంద్రాలకు మిల్లర్లను కేటాయించలేదని నిర్వాహకులు చెబుతున్నారు. అయితే, రైతులు తమ ధాన్యాన్ని తెచ్చి జోగిపేటలోని మార్కెట్‌లో ఆరబెడుతున్నారు. తెచ్చిన ధాన్యానికి వర్షంతో ముప్పుందని రైతు ఆకుల విఠల్ ఆందోళన వ్యక్తం చేశాడు.'

'చేగుంట మండలం వడియారం, ఉల్లి తిమ్మాయిపల్లి గ్రామాల్లో రైతులంతా వరిపంట కోసం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చారు. పది రోజులు గడుస్తున్నా వడ్లు కొనుగోలు చేయడం లేదు. ఇప్పటికే ఒకరిద్దరి పంట వర్షానికి తడిసింది. రాత్రింబవళ్లు కాపలా కాయడం కూడా ఇబ్బందిగా మారింది.'

మెదక్ జిల్లావ్యాప్తంగా 486 కొనుగోలు కేంద్రాలను తెరవాల్సి ఉండగా ఇప్పటికే 442 కేంద్రాలను ప్రారంభించారు. సంగారెడ్డి జిల్లాలో 211 కేంద్రాలకు.. ఇప్పటివరకు 67 కేంద్రాలను మాత్రమే ప్రారంభించారు. కానీ, కోతలు మొదలైనా సెంటర్లలో వడ్లు కొనుగోలు చేయడం లేదు. ఇదే అదనుగా దళారులు గద్దల్లా వాలుతున్నారు. రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని తక్కువ ధరకే వడ్లు కొనుగోలు చేస్తున్నారు.

మిల్లుల కేటాయింపులో జాప్యం

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ ధాన్యం సేకరణ ప్రారంభించకపోవడానికి

మిగతా 8వ పేజీలో.

దీపావళి శుభాకాంక్షలతో
రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

శాంతి 70 - నారాయణగూడ 2.15,9.15

తారకరామ - కాచిగూడ 11.15,6.00 | ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.30
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 8.00,11.30,2.30,6.30,9.30 | SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.15,6.15
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 7.30am | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45

AMB ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి
10.00,1.00,7.30,10.50 తమిళ్: 4.45pm

ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
10.05,1.25,7.40,10.30 తమిళ్: 4.20pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.45,4.50,9.50,8.00 తమిళ్: 8.45,11.50,7.55,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.45,11.55,2.20,6.00 7.00,9.30,10.40
బీఎం.ఎం.ఎం.ఎం 9.20,12.45,1.15,4.10,7.35,11.00
సినిమాస్ - బాలానగర్ 10.15,1.15,4.10,7.35,11.00
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట

జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.45,3.20,6.55,7.15,10.30
ఎం.పి మాల్ - కాచిగూడ 11.15,2.50,6.25,10.00
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.50,11.50,2.30,6.00 7.00,9.40,10.40 తమిళ్: 11.15,6.25,10.00
10.00,1.10,4.30,7.40,10.50
ఏషియన్ రాధిక - కాప్రా 10.15,1.30,7.40,10.45 తమిళ్: 4.30pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.15,1.10,4.30,7.40,10.50
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.25,1.30,4.35,7.40,10.45
మూవీమ్యాక్స్ - మౌలాలి 9.50,1.10,4.30,7.55,11.15 తమిళ్: 9.30,12.00,4.15,7.35,11.00
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.10,1.30,4.35,7.40,10.45
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.15,1.15,7.45,11.15 తమిళ్: 7.35,11.00

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00 | వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00 | శ్రీరమణ - అంబర్‌పేట్ 6.15,9.15
అంజలి 70 - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15 | జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.15,6.00,9.15
రామకృష్ణ 35 - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15 | రాజ్యలక్ష్మి 70 ఎంఎం - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.15,2.30,6.00,9.15 | శ్రీలక్ష్మి క.మం. ఎ/సి - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00 | స్వప్న కాంప్లెక్స్ - కాటెదాన్ 11.15,6.00
తాళ్లూరి ఎ/సి - ఇసిఐఎల్ 11.15,2.00,9.00 | BR హైటెక్ - మాదాపూర్ 8.00am
సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00 | సాయిరాం - మల్కాజ్‌గిరి 8.00am
అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00 | శ్రీరాములు - మూసాపేట్ 7.45am
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00 | గోకుల్ - ఎర్రగడ్డ 8.00am
వెంకటేశ్వర - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
శెట్టి సినిమాస్ - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS RELEASE



శాంతి 70 - నారాయణగూడ 6.00,9.00

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,6.30 | ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 2.15,9.20
తాళ్లూరి ఎ/సి - ఇసిఐఎల్ 2.00,9.00 | సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.30,6.15
ఆరాధన 70 - తార్నాక 11.00,2.00,6.00,9.00 | స్వప్న 70 - కాటెదాన్ 11.15,6.00
మహాలక్ష్మి 70 - కొత్తపేట 2.30,9.45 | ముకుంద్ 70 - మేడ్చల్ 2.15,9.15

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 12.40,7.20
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.30,11.00
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.55pm
గలేరియా - పంజాగుట్ట 4.05pm
బికాప్ - హైటెక్‌సిటీ 1.55pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 12.30,3.40
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,7.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,4.55
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.40pm
మంత్రామాల్ - అత్తాపూర్ 4.45pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 4.30,10.40
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.00,10.30
సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30,4.35,7.35
సినిమాస్ - బాలానగర్ 10.10pm
సినిమాస్ - చందానగర్ 10.10pm
సినీటౌన్ - మియాపూర్ 4.40pm
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15,4.20
మూవీటైమ్ - అమీర్‌పేట 11.15,10.15
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30pm
స్కైమాల్ - సనత్‌నగర్ 4.00pm

GLOBAL CINEMAS RELEASE

కె.జి.ఎఫ్, సలార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ అందించిన కథతో రాబోతున్న గొప్ప చిత్రం "బఘీర"
దీపావళి శుభాకాంక్షలతో
రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

శాంతి 70 - నారాయణగూడ 11.00,6.00

భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45 | శ్రీసాయిపూజా 70 ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00
తారకరామ - కాచిగూడ 2.15,9.00 | కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 2.30,9.30

AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,4.50,7.55,10.50 కన్నడ: 1.25PM | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.20,4.40,7.05,10.10

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.15,12.35,7.15,10.40
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.15,1.20,4.45,7.45,11.10
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.30pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00,12.35,7.15,10.40
PVR గలేరియా - పంజాగుట్ట 11.55,3.20,6.45,10.10
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45,1.40,4.35,7.30,10.40
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.30,7.35,10.40
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.35,1.30,4.35,7.25,10.40
ఏషియన్ రాధిక - కాప్రా 10.35,7.40
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్

10.10,4.40,11.20
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 9.30,12.30,7.55,10.15
10.40,1.35,4.30,7.35,10.45
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.15,1.25,4.40 కన్నడ: 1.00,7.00

తారకరామ 70 - కాచిగూడ 2.15,9.00 | ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 11.15,6.15
తాళ్లూరి - ఇసిఐఎల్ 11.15,6.15,9.15 | SVC శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.15,2.30,6.15,9.45 | లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.15,2.15

GLOBAL CINEMAS RELEASE



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00 | శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.00,6.15
ఇంద్ర నాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.15,6.15 | తాళ్లూరి - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00 | వెంకటేశ్వర 70ఎంఎం - తూప్రాన్ 11.00,2.00,6.00,9.00
అంజలి ఎ/సి - సికింద్రాబాద్ 2.15,9.15

GLOBAL CINEMAS RELEASE

దీపావళి శుభాకాంక్షలతో
రేపే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.15

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00 | SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30 | SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.45,11.35,2.25,5.10,8.00,10.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.50,10.15,1.05,1.35,4.10, 4.40,7.20,7.40,10.25,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.20,10.00,1.15,4.00, 4.30,7.45,10.00,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.00,10.00,12.15,1.15,3.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 9.20,10.00,1.15,4.30,7.45,11.00
ఎం.పి మాల్ - కాచిగూడ 9.40,12.55,4.10,7.25,10.40
జిఎస్ఎమ్ - మదీనగూడ 9.10,10.00,1.15,4.30, 7.15,7.45,10.40,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.00,10.00,1.15,4.30,7.45,11.00
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,1.40,4.35,7.30,10.35
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.20,1.25,4.35,7.25,10.35
శివ శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,12.50,4.00,4.50,7.10,10.20
సినిమాస్ - బాలానగర్ 9.40,12.50,4.00,4.50,7.10,10.20
సినిమాస్ - చందానగర్



MUKTA A2 CINEMAS RAMAKRISHNA GLITTERATI ABIDS
TARAKARAMA 70MM - KACHIGUDA
AMB CINEMAS GACHIBOWLI | PRASADS MULTIPLEX NTR GARDENS
PVR INOX: CYBERBAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | IRRUM MANZIL | NEXT GALLERIA MALL - PANJAGUTTA | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | PRISM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | ATRIUM MALL - GACHIBOWLI | R.K.COMPLEX - BANJARAHILLS | GVK ONE - BANJARAHILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | ASHOKA ONE MALL - KUKATPALLY | SATTVA NECKLACE MALL - KAVADIGUDA
Cinépolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL
ASIAN CINEMAS: MCUBE |CINESQUARE | RADHIKA MJR SQUARE| CINEPLANET | SHIVA GANGA | SHA | JP CINEMAS | GPR
DILSUKHNAGAR | CHANDANAGAR | BALANAGAR | MIYAPUR | MALKAJGIRI
TIVOLI | AAA CINEMAS - AMEERPET
MOVIEMAX AMR MALL MOULALI | MOVIE TIME GACHIBOWLI AMEERPET - SKYMALL

దీపావళి శుభాకాంక్షలతో
రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి | విమల్ 70 - బాలానగర్
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ | తాళ్లూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్

ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | గలేరియా - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | బికాప్ - హైటెక్‌సిటీ | ఏషియన్ రాధిక - కాప్రా
ఎ.ఎం.బి - గచ్చిబౌలి | పివిఆర్ - ఎర్రమంజిల్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | పివిఆర్ - ముసారాంబాగ్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ | ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | మంజీరామాల్ - కూకట్‌పల్లి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జిఎస్ఎమ్ - మదీనగూడ | అట్రియమ్ - గచ్చిబౌలి | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
నెక్లెస్ సత్య - కవాడిగూడ | ప్రిజమ్‌మాల్ - గచ్చిబౌలి | మంత్రామాల్ - అత్తాపూర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | శివ శివాని - దిల్‌సుఖ్‌నగర్ | సుధా - శాలిబండ
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | సినిమాస్ - బాలానగర్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | సినిమాస్ - చందానగర్ | టివోలి - సికింద్రాబాద్ | జె.పి.సినిమాస్ - చందానగర్
ఆర్.కె. - బంజారాహిల్స్ | సినీటౌన్ - మియాపూర్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | సినీ ప్లానెట్ - కొంపల్లి
మరియు ఈ అభిమాన థియేటర్లలో

GEETHA FILM DISTRIBUTORS



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15 | భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.15,6.15 | అంజలి 70 - సికింద్రాబాద్ 11.15,6.15

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.55am | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
PVR గలేరియా - పంజాగుట్ట 11.00am | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.45pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.55am | సినిమాస్ - బాలానగర్ 11.10am
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.40am | జె.పి.సినిమాస్ - చందానగర్ 4.15pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.45pm | శ్రీదేవి మాల్ - హన్మకొండ 10.40am

NTR CINEMAS

విజయవంతమైన 3వ వారం



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.15pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.15,4.25,7.35,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25,8.05
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.30,2.10,8.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 2.00pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 12.45,7.20
గలేరియా - పంజాగుట్ట 2.05,11.00
బికాప్ - హైటెక్‌సిటీ 1.50,8.00
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.05,7.40
పివిఆర్ - ముసారాంబాగ్ 1.00,7.35
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 2.00pm
అట్రియమ్ - గచ్చిబౌలి 1.55,7.35
ప్రిజమ్ మాల్ - గచ్చిబౌలి 2.05pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.30,7.50
ఎం.పి మాల్ - కాచిగూడ 1.55pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 2.10,7.50
నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.15,7.30
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 5.00,10.40
మంజీరామాల్ - కూకట్‌పల్లి 5.35pm
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 5.25pm
మంత్రామాల్ - అత్తాపూర్ 2.15pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 5.10pm
సత్యం - అమీర్‌పేట 1.15,7.30
సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.45,7.40
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.20,10.30
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.30,7.30
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.25pm
శివ శివాని - దిల్‌సుఖ్‌నగర్ 3.40pm
సినిమాస్ - బాలానగర్ 1.00pm
సినిమాస్ - చందానగర్ 3.40pm
సినీటౌన్ - మియాపూర్ 10.50pm
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 4.30pm
లక్ష్మీకళ - మూసాపేట్ 2.45,6.30,9.45
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.40,10.35

విజయవంతమైన 3వ వారం



భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 2.30,9.30 | శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ 11.20,6.20 | లక్ష్మి క.మం - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,9.45 | టివోలి - సికింద్రాబాద్ 10.15,4.30,10.50
తాళ్లూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00 | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 10.15pm
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 10.30,4.40 | ష్యో షమోసుఖ్మో - చింతల్ 9.45pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 5.25pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.10,10.35
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.45pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.45,4.35,10.55
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 3.05pm
గలేరియా - పంజాగుట్ట 11.05,7.40
బికాప్ - హైటెక్‌సిటీ 10.55pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 4.55pm
పివిఆర్ - ముసారాంబాగ్ 2.00pm
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.00pm
అట్రియమ్ - గచ్చిబౌలి 4.55pm
ప్రిజమ్ మాల్ - గచ్చిబౌలి 1.05pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.20,10.30
ఎం.పి మాల్ - కాచిగూడ 5.00pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 12.30,10.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 12.00,9.50
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 3.30,10.20
మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.00pm
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.45pm
మంత్రామాల్ - అత్తాపూర్ 5.10pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 12.00,8.05
ఏషియన్ సత్యం - అమీర్‌పేట 4.15,10.15
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,4.35,10.40
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.30,7.45
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30,10.35
ఏషియన్ రాధిక - కాప్రా 1.35,7.30
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.35,10.50
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30,7.35
శివ శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.20pm
సినిమాస్ - బాలానగర్ 4.00pm
సినిమాస్ - చందానగర్ 2.20pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,4.15
మూవీటైమ్ - అమీర్‌పేట 11.00,7.00
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 11.00,7.30
స్కైమాల్ - సనత్‌నగర్ 7.15pm
మూవీమ్యాక్స్ - మౌలాలి 4.50,10.45
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.25,10.35
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.30,11.15

సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00 | వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00 | మూసాపేట 70 ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00 | శ్రీకృష్ణ 70ఎంఎం 11.00,2.00,6.00,9.00



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.15,9.45
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.00 | SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.00,2.30,7.55,10.40
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,3.55,7.10,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.30,11.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,7.35,11.00 4DX: 1.50pm
ఆర్.కె. - బంజారాహిల్స్ 4.10pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 3.45,10.20
గలేరియా - పంజాగుట్ట 12.40,7.25,11.00
బికాప్ - హైటెక్‌సిటీ 4.25,11.00
పివిఆర్ - ఎర్రమంజిల్ 4.05,10.40 4DX: 1.20
పివిఆర్ - ముసారాంబాగ్ 4.00,10.35
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 2.10pm
అట్రియమ్ - గచ్చిబౌలి 3.30,7.05
ప్రిజమ్‌మాల్ - గచ్చిబౌలి 7.05pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ 11.20,6.40 హిందీ: 3.00,10.20
జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20,3.00,6.40,10.20
నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.20,6.40,10.20 హిందీ: 3.00pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.20,3.00,6.40,10.20
మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.10,7.20
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.00pm
మంత్రామాల్ - అత్తాపూర్ 1.00pm హిందీ: 11.05pm
సుధా - శాలిబండ 10.30pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 12.30,7.30
ఏషియన్ సత్యం - అమీర్‌పేట 1.05,7.20
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30,10.25
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.35pm
ఏషియన్ రాధిక - కాప్రా 1.20pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 7.20pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.25pm
శివ శివాని - దిల్‌సుఖ్‌నగర్ 6.40pm
సినిమాస్ - బాలానగర్ 7.00pm
సినిమాస్ - చందానగర్ 6.40pm
సినీటౌన్ - మియాపూర్ 4.40pm
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 3.50pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 7.15,10.30
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 1.30pm
స్కైమాల్ - సనత్‌నగర్ 12.00pm
టివోలి - సికింద్రాబాద్ 1.10,7.30
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 7.00pm
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 9.00pm
ష్యో షమోసుఖ్మో - చింతల్ 2.30pm
మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00,2.00,10.15
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.20,7.35

ప్రయోగాత్మక పాఠం

- వినూత్నం భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు చిన్నబ్రహ్మయ్య బోధన
- ప్రతీ పాఠానికి ముందు ప్రయోగం ఉండాల్సిందే..
- విద్యార్థుల్లో పెరుగుతున్న ఆసక్తి
- జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి ప్రదర్శనల్లో రాణింపు



భవాని మూలకాలు చెబుతుంటే టైం చూసి పరీక్షిస్తున్న భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు చిన్న బ్రహ్మయ్య

మర్కుక్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మర్కుక్ మండలంలోని దామరకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు చిన్నబ్రహ్మయ్య పాఠం మొదలుపెడితే చాలు మొదట ప్రయోగం ఉండాల్సిందే. ఇప్పటికే విద్యార్థుల చేత చాలా రికార్డులని నెలకొల్పి గిన్నిస్ బుక్ రికార్డుకు కూడా ఒకే ఒక్క అడుగు దూరంలో ఉన్న ఆయన బోధన తీరు సమ్‌థింగ్ స్పెషల్.

భళారే భవాని...

118 మూలకాలు 14.55 మైక్రో సెకండ్స్‌లో చెప్పడంలో చెన్నైకి చెందిన మహాలక్ష్మి పేరిట ఉన్న గిన్నిస్ బుక్ రికార్డు ఈ పాఠశాల విద్యార్థిని భవాని అధిగమించింది. కేవలం 12.15 మైక్రో సెకండ్స్‌లోనే పూర్తి చేసి పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ విద్యార్థిని ప్రతిభను ముందే గుర్తించిన ఉపాధ్యాయుడు చిన్నబ్రహ్మయ్య ప్రోత్సహించారు.

దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో..

ఉపాధ్యాయుడు చిన్న బ్రహ్మయ్య ఆధ్వర్యంలో దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలోనూ ఈ పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రయోగాన్ని ఆవిష్కరించారు. పంటకు ఇరువైపులా అతి సులభంగా ఎరువులు వేసే పరికరాన్ని అతి తక్కువ ఖర్చుతో తయారుచేసి ఓ వ్యవసాయ క్షేత్రంలో ఉపయోగించారు. ఈ పరికరంతో రోజుకు ఒక వ్యక్తి దాదాపు 6 ఎకరాల్లో అలసట లేకుండా ఎరువులు చల్లుకోవచ్చు. దీంతో సమయంతో పాటు డబ్బులు కూడా ఆదా కానుండడంతో ఉపాధ్యాయుడు చిన్నబ్రహ్మయ్య రైతుల నుంచి ప్రశంసలు పొందారు. ఇందుకుగానూ భారత హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్(బీహెచ్ఈఎల్) వారు ఈ ప్రయోగానికి ప్రత్యేక బహుమతిని అందజేశారు.

వ్యర్థాలతో వస్తువులు..

వ్యర్థ శీతల పానీయాల డబ్బాల నుంచి నాణ్యమైన వస్తువులను తయారు చేయడంలో ఆయన దిట్ట. వాటి నుంచి సన్నని ధారాన్ని తీసి విద్యార్థులచే అతి తక్కువ ఖర్చుతో వ్యవసాయ క్షేత్రాలకు చుట్టూ ఫెన్సింగ్ తీగలు, గృహోపకరణాలు తయారీలో సఫలీకృతులయ్యారు. ఈ ప్రయోగమే 2023 సంవత్సరానికి గాను జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో జాతీయ స్థాయికి ఎంపిక కాబడింది. కానీ ప్రభుత్వం ఈ సంవత్సరం జాతీయ స్థాయి ప్రదర్శన నిర్వహించకపోవడంతో అది వాయిదా పడింది. 2024 డిసెంబర్‌లో రెండు సంవత్సరాలకు గాను ఒకేసారి ప్రదర్శన ఉండే అవకాశం ముందని మండల విద్యాధికారి వెంకట్‌రాములు తెలిపారు.



జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఎంపికైన సందర్భంగా విద్యార్థులతో పాటు ప్రశంసాపత్రం అందుకుంటున్న చిన్నబ్రాహ్మయ్య

ప్రయోగాలతో పాఠాలపై ఆసక్తి..



ప్రయోగాలతోనే పాఠాలపై విద్యార్థులకు ఆసక్తి కలుగడంతోపాటు విజ్ఞానం పెంపొందుతుంది. వారిలోని సృజనాత్మకతను బాల్య దశ నుంచే వెలికితీసి పదును పెడితే భవిషత్‌లో రాణిస్తారు. అందులో భాగంగానే ఆనందకరమైన అభ్యాసనం అనే ప్రక్రియ ద్వారా కృత్యాధార బోధన చేస్తూ వారిలో విజ్ఞానశాస్త్రంపై సరైన వైఖరిని, ఆసక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నాం. ఈ పాఠశాల విద్యార్థులు అనేక రాష్ట్ర జాతీయ స్థాయి బహుమతులు గెలుచుకోవడం చాలా ఆనందంగా ఉంది.

-చిన్న బ్రహ్మయ్య, భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు

సార్‌కు కృతజ్ఞతలు..



నేను పదవ తరగతి చదువుతున్నా. చిన్న బ్రహ్మయ్య సారు మార్గదర్శకత్వంలో జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్-2023లో మేము ప్రదర్శించిన ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికైంది. మాలో భయం పోగొట్టి ప్రయోగాలు చేయిస్తున్న మా సార్‌కి కృతజ్ఞతలు.

-యశ్వంత్, విద్యార్థి

ప్రయోగాత్మకంగా బోధించడంతోనే..



నేను పదవ తరగతి చదువుతున్నాను. చిన్న బ్రహ్మయ్య సారు గత సంవత్సరం అక్టోబరు నెలలో మా పాఠశాలకు వచ్చారు. అప్పటి నుంచి మా పాఠశాల విద్యార్థులు అనేక జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు. సారు ప్రతి అంశాన్ని ప్రయోగపూర్వకంగా బోధించడంతో సులభంగా అర్థమవుతుంది. సారుకు ధన్యవాదాలు.

-రేవతి, విద్యార్థిని

స్పెషల్ ఎడ్యుకేషన్ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన



సంగారెడ్డిలోని డీఈవో కార్యాలయంలో ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియను పర్యవేక్షిస్తున్న డీఈవో వెంకటేశ్వర్లు

సంగారెడ్డి అర్బన్ /సిద్దిపేట కల్చరల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి) : డీఎస్సీ-2024లో మెరిట్ సాధించిన ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన మంగళవారం ప్రారంభమైంది. 1:3 మెరిట్ జాబితా ప్రకారం వచ్చిన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలించారు. ఈ ప్రక్రియను డీఈవోలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు. సిద్దిపేట జిల్లాలో 71 మంది అభ్యర్థులకుగాను మొదటి రోజు 59 మంది ధ్రువపత్రాల పరిశీలన పూర్తయ్యిందని జిల్లా విద్యాధికారి శ్రీనివాస రెడ్డి తెలిపారు. బుధవారం కూడా సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేసుకోవచ్చని తెలిపారు. పరిశీలన పూర్తయిన తర్వాత అభ్యర్థుల వివరాలు కంప్యూటరీకరణ చేసి పై అధికారులకు పంపిస్తామని, తదుపరి ఉత్వర్వులు వెలువడ్డాక కౌన్సెలింగ్ ఉంటుందని తెలిపారు. ఈ పరిశీలన ప్రక్రియలో ఏడి వెంకటేశ్వర్ రెడ్డి, కమ్యూనిటీ మోబిలైజింగ్ ఆఫీసర్ రంగనాథ్, జిల్లా గణాంక అధికారి నర్సింలు, ఐఆర్‌పిలు, ప్రధానోపాధ్యాయులు, డిఈవో ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మత విద్వేషాలను రెచ్చగొట్టే అధికారి మాకొద్దు

- ఎన్సాన్‌పల్లి గ్రామస్థుల నిరసన



నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

సిద్దిపేట అర్బన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామంలో స్పెషల్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్న మండల అధికారి మతవిద్వేషాలను రెచ్చగొడుతూ గొడవలకు కారణం అవుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తూ మంగళవారం నిరసన తెలిపారు. ఈ ఆఫీసర్ తమకు అవసరం లేదంటూ నినాదాలు చేశారు. గ్రామంలో చర్చికి సంబంధించి గతంలో గొడవ జరుగుతే పోలీస్ సిబ్బంది వచ్చి అట్టి సామగ్రిని ఆఫీస్ లో ఉంచగా మండల అధికారిగా వ్యవహరిస్తున్న వ్యక్తి తాను గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా ఉన్నారంటూ తాము చెప్పిందే వినాలని అట్టి సామగ్రిని మళ్లీ చర్చి సిబ్బందికి అప్పగించారన్నారు ఆ అధికారిని గ్రామ స్పెషల్ ఆఫీసర్‌గా తొలగించాలని డిమాండ్ చేశారు.

కానిస్టేబుల్ ఇంట్లో చోరీ

- ఎనిమిదిన్నర తులాల బంగారం, 30తులాల వెండి అపహరణ

పెద్దశంకరంపేట, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): కానిస్టేబుల్‌లో ఇంట్లోకి దండగులు చొరబడి నగలు ఎత్తుకెళ్లారు. వివరాల్లోకి వెళ్తే.. పెద్దశంకరంపేట పరిధి వెంకటేశ్వరకాలనీలో నివాసముంటున్న దంతెల సీమాన్ అల్లాదుర్గం పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం ఉదయం 9 గంటలకు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన అతను మంగళవారం ఉదయం 11 గంటల ఇంటికి తిరిగి రాగా తలుపు తాళం పగుల గొట్టి ఉన్నది. లోపలికి వెళ్లి చూడగా బెడ్‌రూంలో బీరువాలోని ఎనిమిదన్నర తులాల బంగారు, 30 తులాల వెండి నగలతోపాటు రూ.15 వేల నగదును కనిపించలేదు. బాధితుడు ఫిర్యాదుతో సంఘటన స్థలాన్ని అల్లాదుర్గం సీఐ రేణుకారెడ్డి, పేట ఎస్‌ఐ శంకర్ పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

వాకింగ్‌తో రోగాలు మాయం

- ఎక్స్ మిలటరీ అధికారి చౌహన్ సంగమేశ్వర్
- ఐఐటీహెచ్‌లో వాకథాన్



వాకథాన్‌లో పాల్గొన్న ఎక్స్ సర్వీస్‌మెన్‌లు, ఐఐటీహెచ్ విద్యార్థులు

కది, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : ప్రతీరోజు అరగంట వాకింగ్ చేస్తే రోగాలు దరి చేరవని ఎక్స్ మిలటరీ చౌహన్ సంగమేశ్వర్ అన్నారు. సంగారెడ్డి జిల్లా కంది పరిధిలోని ఐఐటీ హైదరాబాద్‌లో శుక్రవారం స్వతకృత్ జాగ్రతా స్వత్సాహ్-2024 కార్యక్రమంలో భాగంగా వాకథాన్ అవేర్నెస్ విజిలెన్స్ వీక్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఇందులో భాగంగా ఎక్స్ సర్వీస్‌మెన్‌లు, ఐఐటీహెచ్ విద్యార్థులు ఐఐటీహెచ్ ప్రాంగణంలో 5 కిలోమీటర్లు వాకింగ్ చేశారు. ఐఐటీ హెచ్ ఉద్యోగులకు, సిబ్బందికి, విద్యార్థులకు వాకింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎక్స్ మిలటరీ అధికారి చౌహన్ సంగమేశ్వర్ మాట్లాడుతూ మనం ఎంత బిజీ లైఫ్ గడుపుతున్నా ఆరోగ్య సంరక్షణకు సమయం కేటాయించాలన్నారు. కార్యక్రమంలో ఎక్స్ సర్వీస్‌మెన్‌లు, ఐఐటీహెచ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సర్వేకు ఏర్పాట్లు చేయండి

- అధికారులకు కలెక్టర్ల ఆదేశం

సంగారెడ్డి రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై సర్వేకు సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి కలెక్టర్లు రాహుల్‌రాజు, మనుచౌదరి, వల్లూరు క్రాంతి వేర్వేరుగా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో మంగళవారం సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం నవబంరులో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వే కోసం ఎన్యూమరేటర్లు, ఎన్యూమరేటర్ల బ్లాక్, హౌస్ లిస్టింగ్, ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సర్వే అన్ని ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని ఎలాంటి తప్పులు దొర్లకుండా సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. 2011 జనాభా గణన అనుసారంగా ఎన్యూమరేషన్ బ్లాక్‌లను ఏర్పాటు చేయాలని, కొత్తగా ఏర్పడిన కాలనీలు ఉన్నట్లయితే బ్లాక్‌లను అప్‌డేట్ చేసుకోవాలన్నారు. , 150 కుటుంబాలకు ఒకరు చొప్పున ఎన్యుమరేటర్లకు నియమించాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు మెంచు నగేష్, చంద్రశేఖర్, శిక్షణ కలెక్టర్ మనోజ్, జడ్పీ సీఈవోలు ఎల్లయ్య, జానకి రెడ్డి, డీపీవోలు, ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి



సదరం సర్టిఫికెట్ చూపిస్తున్న దివ్యాంగుడు సమృద్ధి

ఆసరా ఇవ్వండి

- కాళ్లు కోల్పోయి రెండేళ్లయినా పింఛన్ ఇస్తలే
- చేయూతనివ్వాలని దివ్యాంగుడి వేడుకోలు

కోహీర్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) రెండు కాళ్లు కోల్పోయి రెండేళ్లవుతున్నా.. సందరం సర్టిఫికెట్ పొందినా ఆసరా పింఛన్ అందడం లేదని, ఇప్పటికైనా అధికారులు కనికరించాలని సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలకేంద్రంలోని ఎక్కల్‌దేవి కుంటకాలనీకి చెందిన కోనాపురం సమృద్ధి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2022లో ట్రైన్‌లో నుంచి జారిపడి తన రెండు కాళ్లు కోల్పోయాడు. దీంతో అతడికి సేవ చేయలేనని భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. అతని తండ్రి కూడా ముందే చనిపోవడంతో ప్రస్తుతం తన తల్లి నర్సమ్మనే అన్ని తానై చూసుకుంటున్నది. కూలి పనికి వెళ్తూ వచ్చిన డబ్బులతో సమృద్ధిని పోషించుకుంటున్నది. ప్రస్తుత ప్రభుత్వం కనీసం చేయూత పథకం నుంచైనా దివ్యాంగుల పింఛన్ మంజూరు చేస్తే జీవనోపాధికి ఆసరాగా ఉంటుందని వికలాంగుడు సమృద్ధి వేడుకుంటున్నారు.

చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి



షకీల్ (ఫైల్)

చేగుంట, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి చెందిన సంఘటన నార్సింగి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై అహ్మద్ మొహియొద్దిన్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సయ్యద్ షకీల్ (27) ప్లంబర్‌గా జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం సాయంత్రం మిత్రుడు కండ్లకోయ అశోక్‌తో కలసి స్థానిక కాముని చెరువులో చేపల వేట కోసం వెళ్లాడు. చేపల కోసం వేసిన వల తీస్తుండగా కాళ్లకు చుట్టుకోవడంతో నీట మునిగి మృతి చెందాడు. మృతుడి తండ్రి సాజిద్ ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసుకుని మృతదేహన్ని పోస్టు మార్టం నిమిత్తం రామాయంపేట ఎరియా ఆస్పతికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది

పాముకాటుతో బాలుడు..



చింటూ (ఫైల్)

కల్హేర్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మెదక్ జిల్లా సిర్గాపూర్ మండల పరిధి లోని తేల్యా తాండాలో పాముకాటుతో మంగళవారం 12 ఏళ్ల బాలుడు మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. తండాకు చెందిన లంబాడి గోవింద్ అనే రైతు కుమారుడైన చింటూ ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నాడు. మంగళవారం బడికి వెళ్లకుండా తల్లిదండ్రులతో కలిసి చేను వద్దకు వెళ్లాడు. తల్లిదండ్రులు పత్తి తీస్తుండగా, చింటూ సహాయం చేస్తున్నాడు. ఈ క్రమంలో పాముకాటు వేసింది. తల్లిదండ్రులు గమనించి వెంటనే నారాయణఖేడ్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చింటూ మృతి చెందాడు.

ఉపాధిహామీలో అక్రమాలు

- పనులు చేయని వారికి కూలీ డబ్బుల చెల్లింపు...
- ఖేడ్ ప్రజా వేదికలో బహిర్గతం



ప్రజా వేదికలో అక్రమాలు వివరిస్తున్న గ్రామస్థులు

నారాయణఖేడ్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేయక పోయినా వారి పేర్లపై నిధులు స్వాహా చేవారు. మంగళవారం నారాయణఖేడ్ ఎంపీపీ ఆవరణలో నిర్వహించిన ప్రజా వేదికలో ఈ విషయం బహిర్గతమైంది. 14వ విడత సామాజిక తనిఖీని గ్రామాల వారీగా నిర్వహించిన అనంతరం మండల స్థాయి ప్రజా వేదికలో గ్రామాల వారీగా డీఆర్పీలు తమ నివేదికలు చదివి వినిపించారు. మండలపరిధిలోని వెంకటాపూర్‌లో జరిగిన అవినీతి అక్రమాలను కూలీల వారీగా తెలిపారు. పలువురు కూలీలు హైదరాబాద్, సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్ పట్టణంలో ఉన్నప్పటికీ వారి పేర్లను నమోదు చేసి నిధులు దుర్వినియోగం చేసినట్లు తెలిపారు. వీరు పనులు చేయకున్నా చేసినట్లు గ్రామ సభలో వెల్లడించినట్లు, సామాజిక తనిఖీ అధికారిణి వివరించారు. ఈ విషయమై సభలోనే ఇరు వర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో విచారణ అధికారులు జోక్యం చేసుకొని, పనులు చేసిన వారి పేర్లపై నమోదు చేయగా, హాజరైన వారిని పిలిచి ఏయే పనులు చేశారని ప్రశ్నించారు. వారు చెప్పిన పనులకు రికార్డుల్లో నమోదైన పనులకు పొంతన లేకపోవడంతో అక్రమాలు జరిగినట్లు నిర్ధారించారు. కొన్ని కుటుంబాల్లో అదనంగా జాబ్ కార్డులు జారీ చేసినట్లు తేలింది. వంద రోజులు దాటినా కూలీ డబ్బులు చెల్లించడంపై నిలదీశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రజా వేదికలో అక్రమాలను వెల్లడిస్తున్న సామాజిక తనిఖీ బృందం

అందినకాడికి మెక్కేశారు..!

- మృతి చెందిన, బినామీ వారి పేరుతో ఉపాధి నిధులు స్వాహా

అల్లాదుర్గం. అక్టోబరు29 (ఆంధ్ర జ్యోతి). బినామీ కూలీలు, విద్యార్థులు, మృతిచెందిన వారి పేర్లతో ఉపాధి నిధులు కాజేసిన వైనం అల్లాదుర్గంలో మంగళవారం నిర్వహించిన సామజిక తనిఖీ ప్రజావేదికలో వెలుగు చూసింది. 2021లో అల్లాదుర్గంలో ఓ వ్యక్తి మరణించగా అతడి పేరుతో ఉపాధి పనులు చేపట్టినట్లు మాస్టర్‌లో పొందుపరిచి అతడి పెరుతోను అక్రమాలకు పాల్పడినట్లు వారు వివరించారు. పనులకు హాజరు కానప్పటికీ ఒకే కుటుంబంలో వృద్ధులు, కుటుంబ సభ్యుల పేర్లతో డబ్బులు దండుకున్నట్లు తేలిపారు. హైదరాబాద్ లో చెరుకు బండి వ్యాపారం చేస్తున్న వారి పేరు తోను డబ్బులు కాజేసినట్లు తేలింది.

రికవరీ చేస్తామన్న అధికారులు

2023-24 సంవత్సరం నకు సంబంధించిన ఉపాధి పనుల్లో అక్రమాలకు పాల్పడినవారి నుంచి రికవరీ చేస్తామని ఏపీడీ రంగాచారి తెలిపారు. కాజేసిన రూ.3,74,620 రికవరీ చేయడంతోపాటు రూ.59.100 జరిమానా విధిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డీవీవో శ్రీహరి, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏపీవో సుధాకర్, ఎస్‌టీఎం దత్తు, ఎస్ఆర్‌పీ రాజు తదితరులు పాల్గొన్నారు

శ్మశానవాటికకు దారేది?



ముండ్ల పొదలతో బురద మయంగా మారిన దారి

- ముళ్ల పొదలతో దారి కనుమరుగు
- ఏళ్లుగా రైలుపట్టాల పై నుంచే అంతిమయాత్ర
- విన్నవించినా పట్టించుకోని అధికారులు

కోహీర్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : శ్మశానవాటికకు దారిలేక అంతిమయాత్రకు అవస్థలు తప్పడంలేదు. సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కోహీర్‌లోని ఎక్కల్‌దేవికుంటకాలనీ నుంచి అర కిలోమీటరు దూరంలో ఉన్న శ్మశాన వాటికకు వెళ్లే దారి ముళ్ల, పిచిమొక్కల పొదళ్లు, బురదతో కనుమరుగైంది. దీంతో కాలనీలో ఎవరైనా చనిపోతే అంతిమయాత్రకు ఏదోలాగా ఆదారి గుండానైనా వెళ్లాలి.. లేదంటే రైలు పట్టాలపై నుంచైనా వెళ్లాలి. అయితే కాలనీవాసులు తప్పని పరిస్థితుల్లో రైలు పట్టాలపై యాత్ర కొనసాగిస్తున్నారు. రైలు వచ్చినప్పుడు పట్టాల పక్కకు అంతిమయాత్రను కూడా ఆపాల్సిన దుస్థితి నెలకొన్నది. శ్మశానానికి వెళ్లే దారిని బాగు చేయాలని ఆ కాలనీవాసులు చాలా సంవత్సరాలుగా రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దారిని బాగు చేయాలని ఆ కాలనీవాసులు కోరుతున్నారు.

రైలు పట్టాలపై నుంచి అంతిమయాత్ర (ఫైల్)



ఇబ్బందులు పడుతున్నాం

శ్మశాన వాటికకు సరైన దారి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. తప్పని పరిస్థితుల్లో రైలు పట్టాలపై నుంచి అంతిమయాత్ర కొనసాగించాల్సిన దుస్థితి నెలకొన్నది. పాడైన రోడ్డును బాగు చేయాలని పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు.

- శ్రీను, ఎక్కల్‌దేవికుంట కాలనీవాసి

కొన్నేళ్లుగా తప్పని అవస్థలు..



శ్మశాన వాటికకు వెళ్లేదారి సరిగా లేక ఏళ్ల కొద్ది అవస్థలు పడుతూనే ఉన్నాం. పాలకులు మారినా సమస్య పరిష్కారం కావడంలేదు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి మా కాలనీ శ్మశానవాటిక దారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి.

- ఆనంద్, ఎక్కల్‌దేవికుంట కాలనీవాసి

బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్

జహీరాబాద్, అక్టోబరు 29: జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా ఉమా మహేశ్వరరావు మంగళవారం పదవీ బాధ్యతలను చేపట్టారు. ఇప్పటివరకు జహీరాబాద్ మున్సిపల్ కమీషనర్‌గ పనిచేసిన శ్రీనివాస్‌రెడ్డి ఆయనకు పదవీబాధ్యతలను అప్పగించారు. అనంతరం మున్సిపల్ ఉద్యోగులు బదిలీపై వెళ్తున్న కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి, నూతన కమిషనర్ ఉమా మహేశ్వరావుకు శాలువాతో ఘనంగా సన్మానించారు.

బ్రాహ్మణ సంఘం మహిళా జిల్లా కమిటీ ఎన్నిక


శశిరేఖ కులకర్ణి, అధ్యక్షురాలు

సంగారెడ్డి రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణ సంఘం మహిళా విభాగం సంగారెడ్డి జిల్లా కమిటీని సంఘం రాష్ట్ర బాధ్యులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బ్రాహ్మణ సంఘం మహిళా విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శశిరేఖ కులకర్ణి, జిల్లా ఉపాధ్యక్షురాలిగా కరణం మాధవి, జిల్లా కోశాధికారిగా విజలక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహిళా విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శశిరేఖ కులకర్ణి మాట్లాడుతూ తమకు బాధ్యత అప్పగించినందుకు సంఘం రాష్ట్ర కమిటీ బాధ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

'నీటిని పొదుపుగా వాడుకోవాలి'

చేగుంట, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): భూగర్భజలశాఖ మెదక్ జిల్లా అధ్వర్యంలో చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులకు ఈజీఎస్ సిబ్బందికి మహిళా సంఘాల సభ్యులకు భూగర్భజలాల పెంపుదలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో భూగర్భజల శాఖ అధికారి ఎం, సతీష్‌కుమార్‌యాదవ్, ఎంపీడీవో చిన్నారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

జాతీయ సమైఖ్యతా శిబిరానికి తారా విద్యార్థిని

సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్ ఎల్.నికిత జాతీయ సమైఖ్యత శిబిరానికి ఎంపికయ్యారు. తెలంగాణ నుంచి వెళ్లే ఆరు మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్ల బృందంలో బీఎస్సీ సెకండియర్ విద్యార్థిని నికిత కావడం పట్ల ప్రిన్సిపాల్ రత్నప్రసాద్ మంగళవారం ఆమెను అభినందించారు. హర్యానాలోని జిన్డ్ పట్టణంలోని రణబీర్ సింగ్ విశ్వవిద్యాలయంలో వచ్చే నెల 12 వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు జరిగే శిబిరంలో ఆమె పాల్గొననున్నది.

'భూసారాన్ని కాపాడుకోవాలి'

కల్హేర్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి):రైతులు భూసారాన్ని కాపాడుకుంటేనే అధిక దగుబడులు సాధ్యమని సంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి(డీఏవో) శివప్రసాద్ అన్నారు. కల్హేర్‌లోని రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు ఇబ్బడి, ముబ్బడిగా ఎరువులు వాడకం వలన భూమిలో సారం దెబ్బతిని పంటలు సక్రమంగా పండవన్నారు. కార్యక్రమంలో ఖేడ్ ఏడీఏ నూతన్‌కుమార్, భూసార పరీక్ష కేంద్రం ఏఈఏ అంబికాసోని, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

హత్నూర, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పేర్కొన్నారు. హత్నూర మండలంలోని రొయ్యపల్లి, నాగారం, సాదుల్లా నగర్, గుండ్లమాచునూర్, పల్పనూర్, బోర్పట్ల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవదన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమ బోర్డు మాజీ ఛైర్మన్ దేవేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అధ్యక్షుడు వావిలాల నర్సింలు, పీఏసీఎస్ సీఈవో శ్రీనివాస్, ఐకేపీ ఏపీఎం దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

● పెద్దశంకరంపేట, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పెద్దశంకరంపేట మండల పరిధిలోని చీపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. పీఏసీఎస్ చైర్మన్ సంజీవరెడ్డి పెరుమాండ్లగౌడ్, తహసీల్దార్ గ్రేస్‌బాయ్, పీఏసీఎస్ సీఈవో రవీందర్, నాయకులు పాల్గొన్నారు.


హత్నూర: గుండ్లమాచునూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి


పెద్దశంకరంపేట: చీలపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్లసంజీవరెడ్డి

● నారాయణఖేడ్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): ఖేడ్ మండలం సంజీవన్‌రావుపేటలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం సహకార సంఘం చైర్మన్ ఊర్మిళరాంరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు, మాజీ ఎంపీటీసీ మాణిక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

● పుల్‌కల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పుల్‌కల్ మండలంలోని గంగోజిపేట గ్రామంలో డీసీఎంఎస్ అధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చౌటకూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నత్తి దశరత్ మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గొల్ల రాములు, గ్రామ మాజీ సర్పంచ్ గౌండ్ల బాలాగౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి


కంకోల్ బాలుర సంక్షేమ హాస్టల్‌ను తనిఖీ చేసి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి

మునిపల్లి, అక్టోబరు29 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు అన్ని చట్టాలపైనా అవగాహన ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్రన్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని తాటిపల్లి కేజీబీవీ పాఠశాలలో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ముఖ్య అతిథిగా హాజరై చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహహింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోక్సో చట్టం, వరకట్న నిషేధ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులకు న్యాయపరమైన విషయాల్లో ఉచిత న్యాయ సహాయం అందిస్తామన్నారు. న్యాయ సహాయం అవసరమైనవారు న్యాయసేవాధికార సంస్థ సంగారెడ్డి కార్యాలయంలో సంప్రదించవచ్చన్నారు. అనంతరం కంకోల్‌లోని బాలుర సంక్షేమ హాస్టల్‌ను తనిఖీ చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



టీఎన్‌జీవో నేతలకు సన్మానం

టీఎన్‌జీవో సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగింది. ఈ సందర్భంగా టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం.డీ.జావిద్‌అలీ, కార్యదర్శి వి.రవి, అసోసియేట్ అధ్యక్షులు సత్యనారాయణగౌడ్, కస్తూరి వెంకటేశ్వర్లు, నాయకులు కసిని శ్రీకాంత్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, నిర్మలారాజకుమారి, గౌస్, భాస్కర్, యాదవరెడ్డి, సుధామని పాల్గొన్నారు.

- సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి)

యతి నర్సింగానందపై ముస్లింల ఫిర్యాదు

● కోహీర్‌లో స్వచ్ఛంద బంద్

కోహీర్, అక్టోబరు 29: (ఆంధ్రజ్యోతి) మహమ్మద్ ప్రవక్త పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన యతి నర్సింగానంద్ సరస్వతికి కఠిన కారాగార శిక్ష విధించాలని సోమవారం మండల కేంద్రమైన కోహీర్‌కు చెందిన పలువురు ముస్లింలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో, తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ముస్లింలు మాట్లాడుతూ.. ముస్లింల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడుతున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే యతి నర్సింగనంద్ సరస్వతికి కఠిన కారాగార శిక్ష విధించాలన్నారు. అంతేకాకుండా స్వచ్ఛందంగా తమ వ్యాపార దుకాణాలను మూసివేసి ముస్లింలు నిరసన తెలిపారు. కార్యక్రమంలో పలువురు ముస్లింలు పాల్గొన్నారు.

ఒత్తిడి లేకుండా ఉంటేనే గర్భిణులకు మెరుగైన ఆరోగ్యం

నారాయణఖేడ్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి):ఒత్తిడి లేకుండా ఉన్నప్పుడే గర్భిణులు ఆరోగ్యంగా ఉంటూ సుఖ ప్రసవం పొందగల్గుతారని జిల్లా మహిళా సంక్షేమాధికారిణి లలితకుమారి, స్థానిక ఎమ్మెల్యే సతీమణి అనుపమ్మరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఖేడ్‌లో రామక్రిష్ణమఠం, ఇంపాక్ట్ క్లబ్‌ల ఆధ్వర్యంలో ఖేడ్ డివిజన్ పరిధిలోని 300 మంది గర్భిణులకు మెరుగైన ఆరోగ్యం గురించి అవగాహన కల్పించేందుకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యజనని టీం సభ్యులు దీప్తి, నిహారిక, మాధవి, తదితరులు గర్భిణులకు వివిధ విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీడీపీవో బ్రహ్మాజీ, ఐసీడీఎస్ బాధ్యులు సుజాత, ఇంపాక్ట్ ఖేడ్ ఇంచార్జి సంతోష్ కుమార్, ఖేడ్ క్లబ్ అధ్యక్షురాలు స్వేత, సభ్యులు లావణ్య, స్వాతి, అపర్ణ, సంధ్యా, లక్ష్మి, వర్ష, సరిత, రాధిక, హేమలత, ఉజ్వల, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

ధాన్యం దళారుల పాలు..

(5వ పేజీ తరువాయి)

ప్రధాన కారణం రైస్‌మిల్లర్లతో ఒప్పందం కుదరకపోవడమేనని తెలుస్తున్నది. ఈ సీజన్ నుంచి సన్న వడ్లకు ప్రభుత్వం బోనస్ ప్రకటించడంతో సన్న వడ్లను మిల్లింగ్ చేసి సీఎంఆర్ రైస్ అప్పగించడం, దొడ్డు వడ్లను గడువులోపు మరపట్టించి ఇవ్వడంపై ప్రభుత్వం మిల్లర్లతో చర్చలు జరుపుతున్నది. అవగాహన కుదరకపోవడంతో వడ్లు కొనుగోలు చేయడం లేదని సమాచారం. కొన్నిచోట్ల మాత్రం కొనుగోళ్లు ప్రారంభించి సేకరించిన ధాన్యాన్ని గోదాములకు తరలించి తాత్కాలికంగా నిల్వ చేస్తున్నారు. మిల్లర్లతో చర్చలు సఫలం కాగానే ఈ ధాన్యాన్ని మళ్లీ మిల్లుల్లోకు పంపించాల్సి ఉంటుంది. దీంతో, రవాణా, హమాలీ ఖర్చులు కూడా రెండింతలు పెరగనున్నాయి. కాగా ఈ అంశంపై త్వరలోనే తుది నిర్ణయం ప్రకటించనున్నారు. అప్పటివరకైనా రైతులకు భరోసా కల్పించే విధంగా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పది రోజులవుతున్నది

- కుర్మ సాయిలు, రైతు, మాసన్‌పల్లి

కల్హేర్ మండలం మాసన్‌పల్లిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి పది రోజులవుతున్నా ఇంకా వడ్లు కొంటలేరు. మబ్బులు కమ్ముకుంటుండంతో వర్షం పడుతుందేమోనని భయంగా ఉంది. ప్రతీరోజు ధాన్యానికి కాపలా కాయడం ఇబ్బందిగా మారింది. మా కష్టానికి ఫలితం దక్కాలంటే వెంటనే వడ్లు కొనుగోలు చేయాలి.

వర్షం వచ్చిందంటే ఆగమవుతాం

-బండ లింగం, రైతు, శేరిగ్రామం(వెల్దుర్తి)

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను వెల్దుర్తి కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి 15 రోజులు గడుస్తున్నది. ఇప్పటివరకు కూడా కొనుగోలు ప్రారంభించలేదు. ఒకటో తేదీ తర్వాత ప్రారంభిస్తామని అంటున్నారు. వర్షం వచ్చి

మొలకెత్తిన ధాన్యంతో రైతుల ఆందోళన


జంగారాయి కొనుగోలు కేంద్రం వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

చిన్నశంకరంపేట, అక్టోబర్ 29 (ఆంధ జ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు తమ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ చిన్న శంకరంపేట మండలంలోని జంగరాయి కొనుగోలు కేంద్రం వద్ద మంగళవారం రైతులు ఆందోళన నిర్వహించారు. పది రోజుల క్రితం పలు గ్రామాల్లోని వరి ధాన్యం కేంద్రాలను అధికారులు ప్రారంభించినప్పటికి ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని, వర్షాలకు ధాన్యం మొలకెత్తి నష్టాల పాలవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సొసైటీ, ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కేంద్రాల వద్ద ధాన్యాన్ని ఆరబోసి పడిగాపులు కాస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కొనుగోళ్లు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని ఆందోళన వ్యక్తం చేశారు. లేనిపక్షంలో రైతులందరూ కలసి ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు.

వెంటనే కొనుగోలు చేయాలి

-నల్ల కిషన్, రైతు, ఉల్లి తిమ్మాయిపల్లి(చేగుంట)

నాలుగు ఎకరాల్లో వరి కోత కోసి ధాన్యాన్ని ఆరబెట్టాను. మొన్నటి అకాల వర్షానికి కొంత ధాన్యం తడిసి ముద్దయ్యింది. మళ్లీ ఆరబెట్టాను. ఇప్పుడు కొనుగోలు చేయకుంటే వర్షం వస్తుందేమోనని ఆందోళనగా ఉంది. గత ఏడాది ఈపాటికే కొనుగోలు చేపట్టారు. మాకు ఎలాంటి ఇబ్బంది జరగలేదు.

'హోప్' ఆధ్వర్యంలో ఉత్సాహంగా 3కే రన్


3కే రన్ కార్యక్రమంలో ఆస్పత్రి యాజమాన్యం, యువకులు

సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తా సమీపంలోని హోప్ న్యూరో అండ్ కార్డియాక్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్రపంచ బ్రెయిన్ స్ట్రోక్(పక్షవాతం) నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం 3కే రన్ నిర్వహించారు. ఐబీ వద్ద అడిషనల్ ఎస్పీ సంజీవరావు జెండా ఊపి రన్‌ను ప్రారంభించగా, చౌరస్తాలోని కేఎఫ్‌సీ వరకు ఉత్సాహంగా రన్ కొనసాగింది. హోప్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్, న్యూరో సర్జన్ డా.కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రజలు బ్రెయిన్ స్ట్రోక్ బారిన పడకుండా వ్యాయామం ఆవశ్యకత, పక్షవాతానికి కారణాలు, నివారణ మార్గాలు, చికిత్స విధానాలకు వివరించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సంజీవరావు, ఐఎంఏ అధ్యక్షురాలు డా.ఉషాకిరణ్, యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కూనవేణు, డాక్టర్లు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

నాందేడ్ ఎన్నికల నామినేషన్‌లో సురేష్ షెట్కార్

నారాయణఖేడ్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): మహారాష్ట్రలోని నాందేడ్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి రవీందర్ చౌహాన్ ఎన్నికల నామినేషన్ కార్యక్రమంలో మంగళవారం జహీరాబాద్ ఎంపీ, నాందేడ్ ఎన్నికల కాంగ్రెస్ ఇంచార్జి సురేష్ షెట్కార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎన్నికల సభలోను పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేయాలని కోరారు.

సీఎం రేవంత్ ఆధ్వర్యంలో తెలంగాణ అభివృద్ధి

● కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగ్‌రావు



గుమ్మడిదల, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం బ్రహ్మాండంగా అభివృద్ధి పథంలో ముందుకు పోతుందని గుమ్మడిదల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగ్ రావు, మండల నాయకులు మద్ది ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గుమ్మడిదలలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని తెలిపారు. రైతులకు రుణ మాఫీ చేయడమే కాకుండా రైతులకు కావలసిన సౌకర్యాలను ప్రభుత్వమే కల్పిస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి రాబోయే ఎన్నికలలో పుట్టగతులు ఉండవన్నారు. గుమ్మడిదల మండల కాంగ్రెస్ కార్యకర్తలకు తాను ఎప్పటికీ అండగా నిలబడి కాంగ్రెస్ పార్టీ బలోపతానికి కృషి చేస్తానన్నారు.

పొగాకు నియంత్రణపై విద్యార్థులకు అవగాహన

నారాయణఖేడ్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): పొగాకు వినియోగం వల్ల అన్నీ అనర్థాలే కలుగుతాయని జిల్లా పొగాకు నియంత్రణ పర్యవేక్షణ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణఖేడ్ జడ్పీ పాఠశాల ఆవరణలో పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే హాని గురించి విద్యార్థులకు వివరించారు. బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగితే జరిమానా తప్పదన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి


గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

సంగారెడ్డి క్రైం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు పట్టణ సీఐ ఎస్.భాస్కర్ తెలిపారు. సుమారు 65 ఏళ్ల లోపు వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి ఆసుప్రతి ఆవరణలోని పలు దుకాణాల్లో భిక్షాటన చేస్తూ, రాత్రి సమయంలో జనరిక్ మెడికల్ స్టోర్ పక్కనే పడుకొనే వాడని చెప్పారు. అనారోగ్యంతో మృతి చెంది వుండవచ్చని చెప్పారు. మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచామని, ఎవరైనా గుర్తిస్తే పట్టణ పోలీసులకు లేదా 08455 276333 లేదా 8712656718కు నంబర్లకు సంప్రదించాలని కోరారు.

బైక్ అదుపు తప్పి ఒకరికి తీవ్రగాయాలు

పుల్‌కల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన చౌటకూర్ సమీపంలో మంగళవారం సంగారెడ్డి-నాందేడ్, అకోలా 161 జాతీయ రహదారిపై బైక్ అదుపు తప్పి ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. కంది మండలం కలివేముల గ్రామానికి చెందిన నబి(50) ఎస్.ఇటిక్యాల గ్రామానికి వెళ్లి బైక్‌పై తిరిగివస్తుండగా చౌటకూర్ శివారులోని కొండయ్య కుంట వద్ద జాతీయ రహదారిపై బైక్ అదుతప్పింది. దీంతో డివైడర్ వైపునకు దూసుకెళ్లి ఢీకొని కింద పడటంతో నబికి తల, ముఖానికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు ఎన్‌హెచ్ఏఐ అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని నబిని సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

భూవివాదంపై అన్నదమ్ముల ఘర్షణ.. కేసు నమోదు

నిజాంపేట, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): భూ వివాదం విషయంలో అన్నదమ్ములు పరస్పరం దాడి చేసుకోవడంతో మంగళవారం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బత్తుల రాములు, బత్తుల వెంకటేశం మధ్య కొన్నిరోజులుగా భూమి విషయంలో గొడవలు జరుగుతున్నాయి. సోమవారం రాత్రి ఇదే విషయమై పరస్పరం కర్రలతో దాడి చేసుకోవడంతో అన్నదమ్ములిద్దరికి గాయాలయ్యాయి. బత్తుల లక్ష్మి, బత్తుల వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

ఉమ్మడి జిల్లా ఎస్జీఎఫ్ క్రీడా ఎంపికలు

సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లాలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వివిధ క్రీడాంశాలపై అండర్-14, 17 బాయ్స్ అండ్ గర్ల్స్ ఉమ్మడి జిల్లా జట్టు ఎంపికలు మంగళవారం ఉత్సాహంగా నిర్వహించారు. సంగారెడ్డిలోని సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్‌లో బాస్కెట్‌బాల్ క్రీడాకారుల ఎంపిక పోటీలను డీఈవో వెంకటేశ్వర్లు ప్రారంభించారు. స్థానిక స్విమ్మింగ్ పూల్‌లో స్విమ్మింగ్ పోటీలు, అంబేడ్కర్ స్టేడియంలో త్రోబాల్ పోటీలు జరిగాయి. ఇక బీహెచ్ఈఎల్ గ్రౌండ్‌లో స్కేటింగ్ ఎంపిక పోటీలు ఉత్సాహంగా నిర్వహించినట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ అమూల్య తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.